# AWARDS (2022 - 2023)

## సిటీ కళాశాల అధ్యాపకులకు పురస్కారాలు



డాక్టర్ కె.మల్లికార్జున్



డాక్టర్ ఎ.దయానంద్



డాక్టర్ కె.శారద

చార్మినార్: జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సెప్టెంబర్ 5 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించిన అధ్యాపకులకు పురస్కారాలు ప్రకటించింది. ఇందులో సిటీ కళాశాల కామర్స్, గణిత, రసాయన శాస్త్ర విభాగాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు పురస్కారాలకు ఎంపికయ్యారు. వారికి రవీంద్రభారతిలో సోమవారం జరిగే వేడుకల్లో రూ.10 వేల నగదుతో పాటు సర్టిఫికెట్, మెడల్ అందజేసి సన్మానించనున్నారు. కామర్స్ మేనేజ్మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.మల్లికార్జున్‌రావు, మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్‌లో డాక్టర్ కె.శారద, రసాయనశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.దయానంద్‌లు పురస్కారాలకు ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్‌తో పాటు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసింది.

సాక్షి హైదరాబాద్ Sat, 03 September 202
https://epaper.sakshi

## సిటీ కాలేజీ అధ్యాపకులకు పురస్కారం







చార్మినార్, సెప్టెంబర్ 2 : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించిన అధ్యాపకులకు పురస్కారాలను ప్రకటించిందని సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ తెలిపారు. కాలేజీకి చెందిన ముగ్గురు అధ్యాపకులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ పురస్కారాలను ప్రకటించిందని వెల్లడించారు.సిటీ కాలేజీలో కామర్స్, గణిత, రసాయన శాస్త్ర విభాగాలకు చెందిన కె.మల్లికార్జున్‌రావు, కె.శారద, ఏ దయానంద్ సేవలను గుర్తించి ఉత్తమ అధ్యాపకులుగా గుర్తించిందన్నారు. వారిని ఈ నెల 5వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించుకునే గురుపూర్ణిమ సందర్భంగా రవీంద్రభారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో సన్మానించనున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

వార్త

## సిటీ కళాశాల అధ్యాపకులకు ఉత్తమ అధ్యాపక పురస్కారాలు

చార్మినార్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : జాతీయ ఉపాధ్యాయ దినోత్సం సందర్భంగా ఉత్తమ విద్య బోధనలు అందించిన అధ్యాపకులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధ్యాపక పురస్కారాలను ప్రకటించింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అధ్యాపక పురస్కారాలకు రాష్ట్ర హైకోర్టు ప్రక్కనే ఉన్న ప్రభుత్వ సిటీ కళాశాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు ఎంపిక అయ్యారు.కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో దాదాపు పదిహేను సంవత్సరాలుగా పనిచేస్తున్న డాక్టర్.కె.మల్లిఖార్జునరావు,ప్రభుత్వ సిటీ కళాశాలలో యుజి.పిజీ విద్యార్థులకు 20 సంవత్సరాలు నుంచి గణితం బోధిస్తున్న డాక్టర్.కె.శారద,రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్.ఎ.దయానంద్‌లు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారాలకు ఎంపిక అయ్యారు. ప్రభుత్వ సిటీ కళాశాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు ఉత్తమ అధ్యాపక పురస్కారాలకు ఎంపిక అవ్వటం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బాల భాస్కర్ అభినందనలు తెలియజేశారు.

Date: 03/09/2022, Edition: Hyderabad(Hyderabad dist), Page: 2
Source : https://epaper.vaartha.com/